# మనుష్యజాతి తత్త్వవిచారణ

శ్రీ శ్రీనివాసరావు గారు, బి. ఏ

తే. మూలపురుషుండు మానవమూర్తి కెవఁడు?
జాతిభేదంబు లేరీతి జగతిఁ గలిగె?
నాగరికతను బొందు టనంగ నెద్ది?
మనుజసంఘంబు లికముందు మనుట లెట్లు?

## ఆ ది మా న వు లు

ఆదిమానవు డెటులుండెనో మనమిప్పుడు తెలిసికొనజాలము. ఆజాతి యిప్పుడు పూర్తిగ నంతరించిపోయినది. భూమిలోపల దొరకు పుర్రెలనుబట్టి కొంత గ్రహింపవచ్చును గాని యందువలన సరియైన జ్ఞానమును సంపాదించుట కనువు గాకున్నది. ప్రథమమనుజుఁడనియును వాక్సంస్కారము నొందని మానవుఁ డనియు పేర్లను పెట్టి ఆదిమానవ కంకాళములను పరీక్షించిన శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. కాని యిట్టి విచారణవలన ప్రస్తుతము భూమిపై నున్న మానవుని సమస్య తేటపడుట కవకాశము లేదు. ఈ ప్రస్తుతమానవుడు లోకములో నెక్కడున్నను ఎంత నీచస్థితియందున్నను ఆదిమానవునికంటె ననేకరెట్లు జ్ఞానప్రతిభగలవాడు. ఇట్టి మానవజాతికి ఒకప్పుడు భిన్నభిన్న పరిణామజన్మలఁ జెప్పుచుండెడివారు గాని యిప్పుడు శాస్త్రజ్ఞులందఱు ఏకీభావముతో నొక్కటేయుత్పత్తి నొప్పుకొనుచున్నారు. అనగా నీభూలోకములో నొక్క తల్లిదండ్రులే వీరికి మూలకందమనియు వేరువేరు తెగల దంపతులవలన వీరి యుద్భవము కలుగలేదనియు నర్థము. దీనికి శాస్త్రీయమైన ప్రమాణము వీరిలో నెంత భిన్నజాతులవారికి సంభోగము కల్గినను సంతానము కల్గుట దుర్లభము కాకపోవుట యని తెలిసికొనవలెను. సమస్తజీవరాసులలోను సజాతీయతను ధృవపరచుట కిదియే ప్రమాణము. ఈ ప్రమాణము ననుసరించి మనుష్యకోటిలో నెన్ని విలక్షణజాతులు కాన్పించినను సజాతీయములని రుజువు చేయవచ్చును.

## మనుష్యజాతి పుట్టుక

ఇట్టి మనుష్యజాతికి మొట్టమొదటి జన్మస్థానము ఉష్ణదేశ మని శాస్త్రజ్ఞ లొప్పుకొనుచున్నారు. అది ఆసియాయొక్క దక్షిణభాగములోగాని అంతకంటె దక్షిణమున సముద్రములో నొకప్పుడున్న భూభాగములోనుండి యుండవచ్చునని తలంచుచున్నారు. అచ్చటి భూమధ్యరేఖపైనున్న యే భూభాగమునందో యీ మొదటిదంపతులు సృష్టిపరిణామమున మొలకెత్తి యుండవచ్చును. కాని, సృష్టిచిత్రమేమో! జన్మదేశమున నే మొలకయు చాలినంత వీర్యవంతము కాలేదని యనుభవము వలన తెలిసికొనుచున్నాము. ప్రకృతిజనని తనబిడ్డలను బర్యటింప జేసి బాగుచేయు నని తోచుచున్నది. ఆకారణమున మన ఆదిమమానవదంపతుల సంతానము ప్రస్తుత నవనాగరికులవలెనే ఆకలిచేతను, జిజ్ఞాసచేతను, వీరోత్సాహముచేతను ప్రేరేపింపఁబడి యున్న శీతోష్ణభాగములను విస్తరించెను. ఇట్లు విస్తరించి కొన్నికొన్ని శీతోష్ణభాగములనంటి నిలిచి యచ్చట సంఘముగా బెరిగి శరీరసంస్కారము చేతను, చిత్తసంస్కారముచేతను సాంఘికసంస్కారాదులచేతను భిన్నభిన్నజాతులుగా మారినది. ఈ సంస్కారములు చిత్రచిత్రగతులలో నడచుటచేత కేవలము రూపముచేత నొక మనుజుఁ డేజాతివాఁడో చెప్పుట కవకాశము చాలదు. పశుపక్ష్యాదులలో రూపముచే జాతులను గుర్తింపవచ్చునుగాని మనుజునిజాతిని గుర్తించుట కంత సాధ్యము కాదు. పశుపక్ష్యాదులు సాంఘికమర్యాదలచే సంస్కారమును బడయుటకు గాని పోగొట్టుకొనుటకుగాని సామాన్యముగ శక్తివంతములు గావు. మనుజుల విషయ మట్లు కాదు. వారికి విద్యాసంస్కారములు, ఆచారసాంప్రదాయములు సాంఘికసంస్థలు తోడ్పడును. పై రూపులను చండాలురవలె గాన్పించు వారలు కొందఱు సానబట్టని రత్నములు గావచ్చును. పైకి దేవభాషలు పమ్మొహముగ నుండి సంస్కారమున నవనాగరికులుగా నున్న వారొక్కరుడు పైమెరుగులు గల చండాలురు గావచ్చును.

## ప్రధాన మానవజాతులు

మానవకోటియందు ప్రధానముగా నాల్గురకముల జాతులు కాన్పించుచున్నవి. అవియేవి యన తెల్లవారు, పసుపుపచ్చనివారు, చామనచాయవారు, నల్లవారు. ఇందు తెల్లవారు యూరోపుదేశపు టుత్తరపుభాగముల నుండువారు; పసుపుపచ్చనివారు చీనా జపానుదేశములందుండువారు; చామనచాయవారు ఏషియాలో నితరభాగములందుండువారు; నల్లవారు ఆఫ్రికాయందును, ఇండియాలో నచ్చటచ్చట నుండువారు. మనుజునకు ఆదిమనివాసభూమి ఏషియా యని తేలియుండునను ఏషియాలో పడమరభాగమునను ఇండియాయందును ఉన్న చామనచాయ మనుష్యులకును యూరోపియను జాతులకును పోలిక లొక్కటే యగుట వలనను, యూరోపులోని వారందరును మొదట నేషియావారలవలె చామనచాయగనే యుండి శీతలదేశనివాసముచే నిప్పటి మానవజాతిగనే తెలిసికొన వలసివచ్చుచున్నది. వీరియొక్క తొల్లింటి నల్లరంగు కంటిపాపలయందును పైకనురెప్పలందును కాన నగును. ఈ నలుపు అచ్చతెల్లవారియందు కాన్పించదు. అచ్చతెల్లవారు బొల్లివారు. బొల్లివారికి చర్మముక్రింద నల్లరంగు ఉండదు. తెల్లవారు సూర్యరశ్మి కొన్నాళ్లు తగిలినయెడల తెలుపు తగ్గగలరు. ఇందుచే తెల్లవారిని ఇతర రూపురేఖావిలాసములనుబట్టి చామనచాయవారిలో లెక్కచేసిన యెడల మూఁడు జాతులే ప్రధానమైన జాతులుగా పరిగణింపవలసివచ్చుచున్నది. ఈ మూఁడుజాతులకును రంగుభేదమేగాక ముఖస్వరూపమునందును భేదమున్నది. ఆసియాలో పడమటి వైపున నున్నవారు దీర్ఘమైనట్టియు మొనదేరినట్టియు నాసికచేతను తిన్నని నేత్రములచేతను విలక్షితమైన కోలగాని గుండ్రని గాని మోముగలవారై యొప్పుచున్నారు. వీరిని కాకేషియాజాతివారని కూడ చెప్పుచున్నాము. ఇక ఆసియాలో తూర్పువైపున చైనాల నేత్రములును చితుకముక్కును ఎత్తైన బుగ్గయెముకగల పచ్చనిజాతివారిని మంగోలియను లని కూడ పిలుచుచున్నారు. ఇక ఆసియాదక్షిణభాగములో స్వల్పముగను, ఆఫ్రికాయందు విశేషముగను ఉండి నునుపపెండ్రుకలను, బుర్రముక్కును, లోతుకండ్లను గల వారిని నీగ్రోలని పిలుచుచున్నాము. వీరి మువ్వురమధ్యను అంతరాంతరముగ నెన్నియో మిశ్రజాతు లున్నవి. ఇందు పూర్ణముగ మిశ్రజాతియైన వారిని ఆర్యులని మనము వాడుచున్నాము. ఈ ఆర్యులెచ్చటనో ఉత్తరధృవమునుండి వచ్చిరని కొందఱును, మధ్యఆసియా నుండి వచ్చిరని కొందఱును చెప్పుచున్నారు. కాని ఇది సరికాదని ఇప్పు డూహింపబడుచున్నది. నిజముగా ఆర్యశబ్దము సంస్కారముతో సంబంధించినది కాని జాతిమిశ్రముతో సంబంధించినది కాదని తోచుచున్నది. [illegible] గభాగమునకును, పశ్చిమాసియా తూర్పుభాగమునకును మధ్య వ్యాపారకారణమున పైచెప్పిన మూఁడు జాతి ప్రవాహములును గలిసి వీర్యవంతమైనట్టియు, జ్ఞానవంతమైనట్టియు జాతి యుద్భవించినట్లు కన్పడుచున్నది. ఆకోటిజాతిలో నయోబుద్ధులచేత సాగదొక్కినవారు ఆర్య అని పిలువఁబడుచుండిరి.

## బ్రాహ్మణు లొక్కజాతివారు కారు

ఇట్టి యార్యులకు కులపతి బ్రహ్మయైనట్లును వాని కారణమున నాగరిక జనులు జన్మించినట్లును మనపురాణములవలన తెలియవచ్చుచున్నది. ఆ బ్రహ్మకు దితిగర్భమున దైత్యులును అదితిగర్భమున దేవతలును బుట్టినట్లు ప్రసిద్ధముగా చెప్పుకొనుచున్నాము. పంజాబు కుత్తరమున దేవాసురయుద్ధము జరిగినట్లు మన మూహింపవచ్చును. ఆపోరాటము ననుసరించి హిందూదేశము వైపునకు విస్తరించినది దేవతలును పరిషియావైపునకు విస్తరించినది దైత్యు లనియును చెప్పవచ్చును. కాబట్టి మనము హిందూర్యులను అశిత్యార్యులనియును పడమటివైపునకు వలసపోయిన ఆర్యులను అనగా పాశ్చాత్యార్యులను దైత్యార్యులనియును అసురార్యులనియును చెప్పవచ్చును. వీరలే అన్నివైపులకును విస్తరించిన మొదటి బ్రాహ్మణులు. సంతానము లేక బ్రాహ్మణులు.

## సంచారముచే జ్ఞానోపార్జన

ఈ బ్రాహ్మణులు లేక సురాసురులే మన వేదమునందును పారసీకుల జెంద అవెస్తా యందును ఋషులచే స్తోత్రము చేయబడిన దేవతలు. ఈ దేవతలు మొదట భూలోకమున సంచరించిన అత్యుత్తములు గాని కేవలము పంచభూతాధి దేవతలుగా కల్పించి సంబోధించిన శక్తులు గారు. ఈ సంగతి మనకు పురాణ గాథలను బట్టి తెలియగలదు. ప్రాచీనకాలమునాటి యుద్ధములలో గాని నిత్యకర్మలలో గాని ఈ బ్రాహ్మణులు మంత్రమహిమచేత సమములలో సమప్రభావమును కలిగియుండెడి వారని తెలియవచ్చుచున్నది. వీరి మంత్రమహిమ తగ్గిన కొలది వీరి యధికారము తగ్గిన కొలదిని మొదట ఇంద్రాదిదేవతలకును తర్వాత భూపాలకు క్షత్రియరాజులకును పిమ్మట ధనికులగు గుప్తచక్రవర్తులకును అటుపిమ్మట సకల చతుర్వర్ణ భూపతులకును రాజతంత్రాంగధురీణులుగా మారుచు వచ్చిరి. ఇదే విధముగ పాశ్చాత్యదేశములందును శకునములను చెప్పు ప్లామెన్లను వారి దగ్గఱ నుండి రోమను కాథొలికు పీఠము సంపాదించిన పోపువలెను మంత్రాధికారమును తమ చేతియందుంచుకొనిరి. ఈ బ్రాహ్మణులే 'లామా'లను పేరుతో టిబెట్టు దేశమునందు బౌద్ధమతమంత్రములను తమ వశమునం దుంచుకొనియున్నారు. ఈ బ్రాహ్మణులయొక్క ప్రధానలక్షణ మాకాలములో కేవలము సంచారము. వీరు ఆదికాలములలో సపౌకర్యభూములలో చతుస్సాగరపర్యంతమును సంచారము విశేషకాలము చేయుచుండెడివారు. వారి సంచారమునకు సహాయకరమైన గో బ్రాహ్మణులకు హితంబు గోరుచు లోకమిత్రులై జీవయాత్ర చేయుచు జ్ఞానోపార్జన చేయుచుండెడివారు. వీరికి సంసారేచ్ఛ జనించినప్పుడు సమస్తజాతులవారితోడను సమస్తవర్ణములవారితోడను వివాహములు చేసుకొనుచుండెడివారు. వీరు సంపాదించిన జ్ఞానమును పరుల కొసంగుచుండెడివారు. ఇట్టి విధమున నాకాలమున వీరు ప్రపంచమున నాగరికతను విస్తరింపజేసిరి.

## గొప్ప జాతులన్నియు గొప్ప మిశ్రజాతులు

ప్రపంచమున గొప్పజాతు లన్నియు మిశ్రజాతులై యున్నవి. ఎంత మిశ్రములైనంత గొప్పవని కూడ చెప్పవచ్చును. అట్లనుటవలన ధర్మము తప్పి నిర్నియమముగ వర్తించుట మిశ్రమ మని యర్థము చేయరాదు. నీతిహీనులైన తల్లిదండ్రులసంతానము గొప్పదగు నని యర్థమెన్నటికిని కాదు. అట్టి సందర్భములో సంతానము గొప్పది కాజాలదని కూడ లోకానుభవమువలనఁ దెలియుచున్నది. తల్లిదండ్రులయొక్క గౌరవమును చెప్పుకొనలేని సంతానము సర్వసామాన్యముగ శారీరకదౌర్బల్యము బొందక పోయినను మనోదౌర్బల్యము బొందును. రెండుజాతులు గాని రెండువర్ణములుగాని విలోమముగా కలిసిన నేర్పడు సంకరజాతిగాని సంకర వర్ణముగాని పతితమగునని మనుధర్మస్మృతికారుని యొద్దనుండి సామాన్యపండితుని వఱకును అభిప్రాయమున్నది.

## మిశ్రజాతులు తీసికొనవలసిన జాగరూకత

కాని వియ్యమందు రెండు జాతులయొక్కయు రెండువర్ణముల యొక్కయు ప్రతినిధులు సాంఘికసంస్కారమునందు సమములుగా నున్నయెడల నే హానియు సంభవింపదు సరిగదా లాభముకూడ కలుగవచ్చును. అట్టి మిశ్రసంతానమునకు ఏకజాతివారికిని, ఏకవర్ణమువారికిని ఎట్టి విద్యావంతములు సాంఘిక సాంప్రదాయములు సాంఘికావకాశము లుండునో అట్టివే యుండవలయును గాని అందేమియు కొరవడి యుండరాదు. లేనియెడల నా ప్రయోగము దుష్టమై పోవును. ఇట్టి దుష్ప్రయోగమువలననే నాగరిక ప్రపంచములో సంకరజాతికి అగౌరవము వాటిల్లుచున్నది. సంఘదూష్యమునకు గుఱిగాని సంకరజాతి అభివృద్ధి నొందుట కవకాశము లేకపోదు. రెండు సరి సమాన నాగరికతగల సమాజములు వియ్యమందినయెడల సంకరజాతి కెట్టి దౌర్బల్యమును గలుగనేరదని అనుభవజ్ఞానము తెలియజేయుచున్నది. ఇందుకు గొప్పసాక్ష్యము హిందువులయొక్క నాగరికతయే. ఉత్తరహిందూస్థానమున ఆర్యజాతి పూర్ణముగ మిశ్రమమై యున్నప్పటికిని వేదవేదాంగములందును వాఙ్మయధర్మశాస్త్రములందును కళాపరిశ్రమలందును తమ ప్రఖ్యాతిని చూపించుట కిదియే కారణము.

## బొత్తుగా మిశ్రమము లేని జాతి లేనే లేదు

ఈ సందర్భములో నస్ఖలితమైనట్టియు నతిప్రాచీనమైనట్టియు జాతులను, మహాజనసమాజముతో నే సంపర్కమును లేక దూరముగ తొలగి యేకాంతముగ నున్నవని చెప్పవలసి యున్నది. అట్టివారు 'అయినో'లని యొక్క జాతివారు జపానుదీవిలో నుత్తరపుకొన నున్నవారు. వారలకు ఒడలినిండ చిక్కగ బొచ్చు ఉండును. ఇంతకంటె ననాగరికులుగా సింహళద్వీపమున [...] జాతివా రున్నారు. ఇట్టి వారలే మనదేశపు కొండలలో [...] తోడాలు భిల్లులు మొదలగువా రున్నారు. ఇంత యనాగరిక[...] ఇంగ్లాండుదేశములో వేల్సుపడమటి భాగములలోను ఐర్లాండు[...] ములలోను ప్రాచీనజాతి మిశ్రమము ఎక్కువ కాకుండ కనబడు[...] హిందూమహాసముద్రములోనున్న దీవులలోని టాస్మానియనులు ఆస్ట్రే[...] నివాసులు మరియొకలు దక్షిణమెరికాలోని స్వల్పజాతులు మిశ్రము[...] కనబడుచున్నారు. మన దేశములో మాలమాదిగ మొదలైనజాతుల[...] కొంతగుండితకంటె యెక్కువ మిశ్రజాతులు. వీ రెంత ప్రత్యేకముగాడ[...] నున్నను జనసామాన్యముతో కలిసియుండుటవలన మిశ్రజాతి యని చెప్పవలసినదె గాని ఆదిమార్య అని గాని ఆదిమాంధ్రులనిగాని ఆదిమవాసు లనిగాని చెప్పుటకు వీలులేదు.

## ఏకాంతవాసమువలని నష్టములు

నాగరికత తక్కువ యున్నందువలన ప్రాచీనజాతులని యన్ని సందర్భములలోను చెప్పుటకు వీలులేదు. ఉత్తరసైబీరియాలోనున్న ఎస్కిమోలున్నూ ఉత్తర అమెరికాలోనున్న ఎర్రయిండియనులును దొలుత మంగోలియావారలే. ఎర్రయిండియనులయందు మంగోలియను కన్న కనబడదు కాని ఎస్కిమోలయందు కనబడును. వీ రతిశీతలప్రదేశములం దుండుటవలన తమ శక్తిసామర్థ్యములను శీతలవాతావరణమునకు ధారపోయవలసి వచ్చుచున్నది. ఇదే విధముగ నత్యుష్ణదేశమువారును తమ శక్తి సామర్థ్యములను వేడిమినుండి రక్షించుకొనుటకు పోగొట్టుకొనవలసిన వారగుచున్నారు. కాబట్టి జాతియొక్క గొప్పతనము కేవలము జన్మమీదనే గాక పరిశీలనములమీదను ఇతర అవకాశములమీదను గూడ నాధారపడి యున్నది. స్థైర్యము బుద్ధిమత్త్వత, ఉపాయశీలత ధారణాశక్తి కల్పనా సామర్థ్యము—ఇవియే గొప్పజాతికి లక్షణములని తలంచినయెడల ఇట్టివి ఎస్కిమోలందును ఎర్రయిండియనులందును పూర్ణముగ నున్నవని వారిలో సంచారముచేసినవారు చెప్పుచున్నారు. కాని వీరు మహాజనసమాజము నుండి తెగిపోవుటవలన నీయనాగరికత సంభవించినది. ఒక విడిపడినవాడు సంఘము నుండి వెలియై యనాగరికు డెట్లగునో యట్లే యొక సంఘమును అగును. అనగా యేకాంతముగనున్న విద్యార్థియు నట్లగునని యర్థము కాదు. ఒక విద్యార్థి తనజ్ఞానోపార్జనకొఱకు బ్రతికియున్న వారిసంఘమును త్యజించి గ్రంథరూపమున నున్న మహాత్ముల సాహచర్యము చేయుచున్నాడని చెప్పవచ్చును. అట్టిమహాత్ముల సాహచర్యము జీవించుచున్నవారికంటె నెక్కువ కావచ్చును. అందువలన యేకాంతవాసముయొక్క నష్టము సంఘటింపజాలదు.

## పూర్ణమైన ప్రకృతిజీవనముయొక్క పాతిత్యము

జీవప్రపంచములో బాగుపడు టెంత సులభమో చెడిపోవుటయు నంతసులభము, సులభతరమని చెప్పవచ్చును. మనుజు లడవులలోగాని ఊసరక్షేత్రములలో గాని అతిశీతలప్రదేశములలో గాని లేక అత్యుష్ణపరిస్థితులందు గాని యున్నయెడల నట్టిస్థితిగతులలో నే జంతువుగాని పతితము గాకుండ నుండలేదు. మనుజుడు తన మేధాశక్తిచేత కొంతవఱకు రక్షించుకొనగలడు గాని యసాధ్యమైనపుడు నాగరికతనుండి పతితుడు గావలసి వచ్చును. అట్లు పతితులైన వారని యేమో మా ఎస్కిమోలనుగూర్చియు ఎర్రయిండియనులనుగూర్చియు చెప్పవలెను గాని ప్రాచీనజాతు లని చెప్ప నవకాశములేదు. వీరు ప్రకృతి ననుసరించి పోవుటలో నతిదూరముపోయి యున్నారు.

కేవలము ప్రకృతిజీవనమే గొప్పదనియు, నాగరికతయే సాంఘిక పతనమనియు నొకవాద మున్నది. దీనికి ఫరాసుదేశపండితు డగు రూసో యొక్క గొప్ప సిద్ధాంతి. ఈయన ప్రాచీనస్వభావజీవనము సంపూర్ణజీవన మని వర్ణించి యున్నాడు. అట్టి స్వభావమునకు ఆస్తిలేదు లేనిపోని శాసనములు లేవు. పరిపాలనాబాధ లేదు. సాంఘికకల్పితమైన పెద్దచిన్న తారతమ్యములు లేవు. హాయిగ స్వేచ్ఛగ నుండవచ్చునని ఆయన యతిశయోక్తులతో వర్ణించియున్నాడు. కాని యిట్టి యవస్థయందు మనుజునకు సుఖముగాని గౌరవముగాని లేదని మనము గ్రహింపవచ్చును. ప్రకృతి మానవునకు అనుకూల పరిస్థితు లేర్పడినతోడనే సంతానవంతుండగును. సంతాన మభివృద్ధియైన తోడనే నాగరికత తప్పదు. నాగరికతవెంట సాంఘిక నియమములు రాక తప్పవు.

## మహాజనసమాజమధ్యమున నేకాంతవాసము నేము యూదులు

ఇక మహాసమాజము మధ్యనుండియు మిశ్రము కాకుండ ప్రత్యేకలక్షణము ములను గాపాడుకొన్న జాతి యొకటి కలదు ఆదియూదుల జాతి. వీరి సంఖ్య యొక్క కోటికంటె నెక్కువ లేదు. వీరు ప్రపంచములో నన్ని ప్రాంతముల నున్నారు. వీరికి స్వంతదేశమనునది లేదు. వీరికి సంగీతమునందు తప్ప మరి యే కళ యందును పరిశ్రమలేదు. వీరు తమ ధర్మశాస్త్రమును వాఙ్మయమును వైరిస్తవసంఘముల కొసంగి పేరు గాంచిరి గాని పెద్దరాజకార్యములందు గాని పెద్ద యుద్ధములందుగాని పెద్దపరిశ్రమలందుగాని ప్రసిద్ధి నొందలేదు. వీరు తమను జయించిన వారినుండి యెన్ని యవమానములైన బొందియుండిరి గాని అంతర్వివాహముల కొప్పుకొనలేదు. వీరును ఇప్పుడిప్పుడు అమెరికాయందు తమపూర్వపు పట్టుదలను వదలిపెట్టి మహాజనసమాజములో చేరుచున్నారని తెలియవచ్చుచున్నది. వీరికి ప్రత్యేకదేశము లేకపోవుటవలన వారిపట్టుదలను వీడినయెడల తమ విడి వ్యక్తిత్వము లేకుండ మహాజాతులలో గాన్నాళ్లకు కలిసిపోవుదురు.

## భాషాతత్వమునననుసరించి జాతితత్వముండవలసిన యవసరములేదు

ఈమధ్య భాషాతత్వశాస్త్రము ననుసరించి మనుష్యజాతి తత్వమును నిర్ణయింప కొందరు పెండలిడిరి. భాషాసంబంధము వలన జాతిసంబంధమును తెలిసికొనవచ్చునని వీరి వాదము. ఇందు కొలది సత్యముండవచ్చును గాని యెల్లచోటులను వర్తింపదు, ఒకజాతి అన్యజాతినుండి భవనగాని భాషాపద్ధతులుగాని స్వీకరింపవచ్చును. ఒక్కొకయెడ నొకజాతి పరభాషను స్వీకరించుటకు బలవంతపెట్టబడవచ్చును. అట్లు బలవంతపెట్టిన జాతి యంతరించి పోయినను మొదట బలవంతముమీద గైకొన్నజాతి యా యభ్యాసములోనే యుండవచ్చును. అంతేగాక రెండు భిన్నజాతుల ప్రతినిధు లొకే సందర్భములో నొక్కటే విధముగ కాకతాళీయముగ బలుకవచ్చును. అంతమాత్రముచేత సజాతీయతను రుజువు సేయుట కవకాశములేదు.

## గొప్పజాతుల భావిపురోవృద్ధి

ఇకముందు ప్రపంచములో నే జాతులు ప్రాముఖ్యతనువహించునో యించుక విచారింతము. ముక్కడిజాతులను వదలిపెట్టి లెక్కలోకి తీసుకొనవలసిన జాతులు మనకు తూర్పుననున్న పచ్చజాతివారైన చీనా జపానీయులును, మనకు పడమట యూరోపీయజాతులును మధ్య మనజాతియు ఇతర ఏషియావాసులును అయియున్నారు. మన్నంటెవరు గొప్పవారు కావలసియున్నారో యోచింతము. గొప్పతనము కేవలము సంఖ్యలో నున్నదని తలంచుకొడల నీగ్రోలు గొప్పవారగుదురని చెప్పవలసివచ్చును. గొప్పతనము బుర్రపెద్దదిగా నుండుటలో నున్నదని యనుకొనిన యెడల చిన్నతలలో మెదడుయొక్క మడత లెక్కువ యుండవచ్చునని శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. కాబట్టి తలయొక్క పెద్దరికమునుబట్టి దాని నిర్ణయింప వీలులేదు. గొప్పపనులు చేసిన జాతి గొప్పయని చెప్పవచ్చు ననుకొందము. గొప్పపనులనగా నేమి? జపానీయులు రష్యాదేశమును గొట్టక పూర్వము ఉన్నతమైన సాంఘికజీవనమును ఉత్తమమైన గార్హస్థ్యజీవనమును కవితాభిమానమును కళాభిమానమును ప్రకృతిసౌందర్యాభిమానమును గల చక్కని సంస్కారజీవనమున్నను వీరి గొప్పతనము నెవ్వరును గాటింపలేదు. వారు తమ యేకాంతవాసమును త్రోసివేసి ప్రపంచరంగమున బ్రవేశించి యంత్రశాస్త్రమును సాధించి నవీన యుద్ధవిద్యయం దారితేరిన తోడనే గొప్పవారని పేరొందిరి. ఇట్టి నవనాగరికతవలన వారియొక్క సమాజసుఖమూలగుణములకు కొంత నష్టము వాటిల్లియుండవచ్చును. గాని అట్టి నష్టమున కనేకరెట్లితరవిధముగ లాభము చేకూరియుండవచ్చును. వీరిప్రక్కను దాదాపు నలువదికోట్ల చీనావారు అభివృద్ధినొందుటకు పెనగులాడుచున్నారు. వీరు ప్రపంచమున కొకప్పుడు నాగరికత నొసంగియున్నారు. వీరు తమదేశములోనున్న గనులను బయటకు దీసి యంత్రశాస్త్రమును సాధించి నిలిచిరేని జపానీయులెందుకును వీరిముందు పనికిరారు. అంతేకాక వీరు విద్యుత్ప్రతిందిని తగ్గించి సైబీరియా గోధుమపంటను భుజించినయెడల యెక్కువ మేధావంతులు కాగలరని పాశ్చాత్యులు భయపడుచున్నారు. మరియు నెన్ని బాధలు కల్గినను వీరి జనాభివృద్ధి వీరిని రూపుమాయకుండ జేయును. ఇక యూరోపుజాతి ప్రస్తుతమెంత యైశ్వర్యవంతమైనను భాగములుగాఁ జీలియున్నారు. ఏషియాయందలి ఇతరజాతులును ఇటులనే చేరియున్నారు.

## సర్వప్రపంచమున గొప్పజాతులమధ్యనున్న గొప్ప కాబోవుజాతి

జపానీయులు గొప్పజాతియై హిందూదేశమునకు తూర్పుననున్నవారు: పడమట పాశ్చాత్యదేశీయులు ఈపటికే నాగరికతయందు ప్రసిద్ధినొందియున్నారు. ఇట్లు వీరిరువురిమధ్య హిందూజాతికి తాకిడి తగులుచున్నది. హిందూజాతికి పూర్వగౌరవ మున్నది. సంఖ్యయందు సామాన్యముగానే ఉండతరతిని నానాజాతుల మిశ్రమము గానబడుచున్నది. వైష్ణవమతముద్వారా పాశ్చాత్యులతోడను బౌద్ధమతముద్వారా చీనా జపానీయులతోడను సంబంధము కుదిరియున్నది. జాతీయత కవసరమైన హద్దులు దేశమున కేర్పడియున్నవి. లోకసంబంధమున కవసరమగు సముద్రపు రేవు దారి యున్నదేర్పడియున్నది. ఇక నీజాతియొక్క యేకాంతవాసమే మాత్రమును సాగదు. ప్రపంచరంగమున విజృంభించి గొప్పతనమును సంపాదించి తీరవలెను, వేరుమార్గము లేదు. కావున నీజాతి

తే. వీక నేకాంతవాసంబు విడిచి పుచ్చి
దేశదేశములందునఁ దిరుగగలదు
ధర్మకర్మల నవరించి తగిన రీతి
బ్రతుకు కలనిలో కలబడి ప్రబలగలదు.

---

## గాలి పిలుపు

శ్రీ నోరి నరసింహశాస్త్రి గారు

ఆర్ద్రమైన హృదయాంతర్భాగం
బనుకరింప గేహమునన్
ద్వారము లన్నియు బంధించుటచేఁ
దట్టపుచీకటి క్రమ్మెన్.
నిను ధ్యానించుచు నిన్నే పిలుచుచు
నిట్టూర్చుచు నే నుండన్,
నీ కఠినాకృతి నిర్వగ మదిలో
నీరసించి నే నుండన్ ;
స్పష్టంబుగ నా సంజ్ఞాక్షరములు
శ్రవణంబుల ధ్వనియించెన్ ;
శాంతగౌరవము సాదరమధురము
స్వరము నీదిగా తోచెన్.

ఒక్కసారిగా నులిక్కిపడి నే
నోహో వచ్చితినంటిన్;
ఒక్కగంతుతో నుత్సాహంబున
నరికి వీధిలో నుంటిన్.
వీధి యంతయును విగతజనంబై
బిచ్చగానివలె నుండెన్,
వీధి యంతయును వెదకితి నీకై
వెఱ్ఱివానివలె వృథగా
ఈ విధమున న న్నేరియింపంగా
నేమే భూతము లనెనో,
నీవె నాకై నీ మందిరమున
నిల్చి పిల్చితివో, సఖుడా !